# క్రాప్ కాలనీలను బట్టే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- **వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఆర్థిక ఫలితాలు సాధించేందుకు క్రాప్ కాలనీలు ఎంతో దోహదపడుదాయని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి తెలిపారు. ఏ ప్రాంతంలో ఏఏ పంటలు పండుతాయనే అంశంపై స్పష్టత వచ్చినపుడే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో పంట నేలల స్వరూపం, వాతావరణ పరిస్థితులు, సాగునీటి సౌలభ్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని పంటల సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు.

శుక్రవారం తెలంగాణ ఫ్యాప్సీలో అసోచం సంస్థ నిర్వహించిన ఫుడ్ ప్రాసెసర్స్ సెమినార్‌కు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా యూనిట్‌గా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పే అంశంపై సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆదిలాబాద్, జహీరాబాద్ ప్రాంతాల్లో ఆలుగడ్డ, ఆర్మూరు, నిజామాబాద్ ప్రాంతాల్లో పసుపు ఇలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో పంటకు నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు. వాటిని గుర్తించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పితేనే వాటి మనుడగ సాధ్యమవుతుందని చెప్పారు.

ఈ సదస్సులో అసోచం తెలంగాణ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీకాంత్ బాడిగ, ఫ్యాప్సీ ఫుడ్ ప్రాసెసింగ్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రతినిధులు అరుణ్, క్యాతి తదితరులు పాల్గొన్నారు.